Rged N.o 92

THE LARGEST CIRCULATED TELUGU DAILY FROM THE CAPITAL

Es 1926

గోలకొండ పత్రిక

సంపాదకుడు: ఎస్. నరోత్తమరెడ్డి, ఎం. ఏ.

సంపుటి 17 సంచిక 316 • హైదరాబాదు 14—10—1964 బుధవారం • 4 పేజీలు 7 పైసలు

గోలకొండ పత్రిక చందారేట్లు

సంవత్సరానికి	రు.	27-00
అర్ధ సంవత్సరానికి	"	14-00
8 నెలలకు	"	7-00
విడిప్రతి	7	పైసలు
ఆదివారం సంచిక	10	"

మూడు నెలలకు తక్కువ చందా తీసుకోబడదు.

File Dept. of Information and Public Relations, Hyd. A. P.
100271

నవంబర్ ఆఖరు వారంలో జయప్రకాశ్ తూర్పు పాకిస్తాన్ పర్యటన

కోహిమా, అక్టో 18: నవంబర్ ఆఖరు వారంలో తాము తూర్పు పాకిస్తాన్‌లో సుహృద్భావ పర్యటనను జరుపుతామని సర్వోదయ నాయకుడు జయప్రకాశ్ నారాయణ నేడు తెలిపారు.

ఈ పర్యటనలో శ్రీ నారాయణవెంట కొందరు సర్వోదయ కార్యకర్తలుగూడా ఉంటారు.

పప్పు, గోధుమ, ఇతర ముతక ధాన్యాలకు ధరల నిర్ణయం

ఎక్స్‌మిల్లులు, టోకు, చిల్లర స్థాయిలో బియ్యంధరలనిర్ణయం

న్యూఢిల్లీ, అక్టోబరు 18

1964-65 పంట కాలానికయి స్టాండర్డు రకాల పప్పు గోధుమ, ముతకధాన్యాలకయి కేంద్రప్రభుత్వం ఉత్పత్తిదారుల ధరలు ప్రకటించింది.

ప్రభుత్వం బియ్యానికయి ఎక్స్‌మిలు టోకు ధరలు, వినిమయదార్ల కేంద్రముల టోకుధరలు మరియు చిల్లర ధరలని మూడు అంతస్తులలో ధరల నిర్ణయించగలదు.

స్టాండర్డు రకాలపప్పుధర వివిధ రాష్ట్రాలలో క్వింటల్‌కు రు. 84నుండి రు 41 వరకు నిర్ణయింపబడినది.

వినిమయ కేంద్రాలలో బియ్యం చిల్లరధర కిలోగ్రాముకు 65 పైసల నుండి 75 పైసల వరకు టాయి

1964-65 పంట కాలానికై గోధుమ ఉత్పత్తిదారుల ధరలు ఈ విధంగా ఉన్నాయి.

ఎర్రరకం క్వింటల్ రు. 45-50 తెల్లరకం సాధారణమైనవి క్వింటల్ రు 49-50, జొన్నలు, సజ్జలు, మొక్కజొన్నలలాంటి ముతక ధాన్యం ధరలు ఈ దిగువ లోపున నిర్ణయించడానికి రాష్ట్ర ప్రభుత్వాలకు అధికారమివ్వబడింది.

పచ్చజొన్నలు క్వింటల్‌కు రు. 80 నుండి రు. 88-50, సజ్జలు క్వింటల్‌కు రు. 40 నుండి రు. 40-50, మొక్కజొన్నలు క్వింటల్‌కు రు 86 నుండి రు. 86-50.

కేంద్ర ఆహారమంత్రి సుబ్రహ్మణ్యం ఈధరలప్రతిపాదనలు విలేకరులకు తెలిపారు.

కేంద్రం నిర్ణయించిన ఈ ధరల దృష్టిలో ఉంచుకొని రాష్ట్రాలు బియ్యానికి ఎక్స్‌మిల్లు హోల్‌సేల్ చిల్లర ధరల నిర్ణయించగలవు. టోకు వర్తకులకు ఒకటిన్నరనుండి రెండు శాతం చిల్లర వర్తకులకు వాల్గునుండి 7 శాతం లాభాలు వదలబడుతాయి.

స్టాండర్డు రకాల పప్పు ధరలు వివిధ రాష్ట్రాలవారీగా క్వింటల్‌కు:-

ఆంధ్ర అక్కుళ్ళు రు. 88, అస్సాం వింటల్ సాలి రు. 84, బిహార్ కోర్స్ రకం రు. 86, గుజరాత్ సాధి రు. 89 కేరళ పాల్టాట్ మట్ట రు. 40, మధ్యప్రదేశ్ గురుమట్టా రు 84, మద్రాస్ కట్టిసాంబి రు. 88.50, మహారాష్ట్ర మైసూర్ దేబన్ సా రు 86-50, ఒరిస్సా సాదారకం రు. 84, పంజాబ్ బేగమి రు. 86. రాజస్థాన్ సుతర్ సాల్ రు 85, ఉత్తరప్రదేశ్ గెడ్ మాడు రు. 85, పశ్చిమ బెంగాల్ సాదా రు 87-50.

సీలేరు ప్రాజెక్టుకు రు. 1.44 కోట్ల హామీ

రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయం

హైదరాబాదు అక్టో 18

ఒక స్విట్జర్లాండ్ సంస్థ నుండి సీలేరు ప్రాజెక్టుకు కావలసిన పరికరాలను కొనుగోలు చేయడానికిగాను ఒకకోటి 44లక్షల రూపాయలకు హామీ యివ్వడానికి రాష్ట్ర మంత్రి మండలి నిన్న ఇక్కడ సమావేశమై నిర్ణయించినది.

అంతర్విశ్వ విద్యాలయ స్త్రీల టేబిల్ టెన్నిస్ టోర్నమెంటు

తిరుపతి, అక్టో 18

గతరాత్రి నిర్ణయింపబడిన పోటీలలో బొంబాయి, మద్రాసు, ఢిల్లీ జట్లు ఇక్కడ జరుగుచున్న అంతర్విశ్వ విద్యాలయ స్త్రీల టేబిల్ టెన్నిస్ టోర్నమెంటులో సెమిఫైనల్సుకు చేరుకొన్నాయి.

బొంబాయి పూనాను 8-0స్కోరుతోను, మద్రాసు విక్రమ్‌ను 8-1 స్కోరుతోను, ఢిల్లీ రాజస్థానును8-1 స్కోరుతోను ఓడించాయి.

హోటళ్ళు, రెస్టారెంట్లలో ధరల స్థిరీకరణ

ప్రభుత్వంచే సంఘం నియామకం

న్యూఢిల్లీ, అక్టోబరు 18

హోటళ్లు, రెస్టారెంట్లలో ఫలహారాల, పానీయాల ధరలను క్రమబద్ధం చేయడము వాంఛనీయమని ప్రభుత్వం భావించింది ఇందుకుగాను భారత హోటళ్లు, రెస్టారెంట్ల సంఘాల సమాఖ్య ప్రతినిధులతోనూ, ఢిల్లీ ప్రాంతములోని హోటళ్లు, రెస్టారెంట్ల సంఘము ప్రతినిధులతోనూ కేంద్ర రవాణాశాఖ మంత్రి శ్రీ రాజ్‌బహదూరు సంప్రదింపులు జరిపారు. దేశంలోని కొన్ని హోటళ్లు రెస్టారెంట్లూ ధరలను పెంచ నిర్ణయించాయనీ అప్పుడే అని సవరించిన ధరలను సూచించే కార్డులను ముద్రించాయనీ ఈ సందర్భముగా వెల్లడయింది

అందువల్ల హోటళ్ళు, రెస్టారెంట్లలో ధరలను క్రమబద్ధము చేసేందుకు ప్రభుత్వము ఒక సంఘాన్ని నియమిస్తోంది. ఈ సంఘంలో భారత హోటళ్లు రెస్టారెంట్ల సంఘాల సమాఖ్య ప్రతినిధులూ వివిధ మంత్రిత్వశాఖల ప్రతినిధులూ సభ్యులుగా ఉంటారు. దేశములో వివిధ నగరాలలోని దాదాపు 100 రెస్టారెంట్లలో ధరపరలను పరిశీలించి వాటిని స్థిరపరచేందుకూ వీలైతే తగ్గించేందుకూ ఈసంఘము తగు సిఫార్సులు చేస్తుంది. ఈసంఘం త్వరలోనే నెలలోల్పబడుతుంది. మూడు నెలలలో ప్రభుత్వానికి తమ నివేదికను సమర్పిస్తుంది.

శ్రీఎల్. లక్ష్మణదాస్

ఎ.పి.సి.సి. ప్రధాన కార్యదర్శిగా నియామకం

హైదరాబాద్, అక్టోబరు 18

ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ ప్రధాన కార్యదర్శులుగా ఉన్న శ్రీయుతులు కె చొక్కారావు విజయ భాస్కరరెడ్డి గారలు జిల్లాపరిషత్తు అధ్యక్షులుగా ఎన్నికయినందున వీరు కార్యదర్శి పదవులకు ఇచ్చిన రాజీనామాలు అంగీకరింపబడినవి.

శ్రీకాకుళం ఎం-ఎల్-ఏ- శ్రీ ఎల్-లక్ష్మణదాస్ ప్రదేశ్ కాంగ్రెసు ప్రధాన కార్యదర్శిగా నియమింపబడినారు- ఇప్పుడు వి-ఎ-సి- శ్రీ శీలం సిద్దారెడ్డి, లక్ష్మణదాసుగారలు కార్యదర్శులుగా వ్యవహరిస్తారు-

నవచైనాలో వర్గ పోరాటం

యువజన సంఘం ఖండన

పెకింగ్, అక్టోబరు 18

ప్రజాభ్యుదయానికీ, ప్రజాశ్రేయస్సుకూ, "వర్గపోరాటం" ఒక్కటే శరణ్యమని పెకింగు పాలకులు పదేపదే నినాదాలు చేస్తున్నా, చైనాలోని గ్రామ ప్రాంతాలకు చెందిన యువజన సంఘం సభ్యులు, అదంతా వట్టి బూటకమని బహిరంగంగా ఖండించి, దానితో తమకు సంబంధం లేదని బహిరంగముగా ప్రకటించారు.

చైనా అధికారపక్షం ప్రచారము చేస్తున్న "వర్గపోరాట," "విప్లవవాదము" మొదలయిన నినాదాలను యువజనసంఘం ఏవగించుకుంటున్నది.

ఈ యువజనసంఘం పత్రిక యిటీవలి సంచిక మొదట పేజీలో షాన్సీ రాష్ట్రంలోని ఆనంఘం జిల్లాకు కొందరు సభ్యులు వెలిబుచ్చిన అభిప్రాయాలు ప్రచురించారు. "విప్లవానికి అనుకూలమైన పరిస్థితులు వున్నా, లేకపోయినా మాకు వాటితో సంబంధములేదు. మేము రైతులం. వ్యవసాయము చక్కగా సాగిస్తేచాలు" అని ఒక సభ్యుడన్నాడు. మరొక సభ్యుడు యిలా అన్నాడు,

"గ్రామంలో వున్న వారంతా దాదాపు బీదవారే. భూస్వాములూ, గొప్ప రైతులు జిల్లాం పోయింది శాంతిజీవితంలో వర్గపోరాటం ఎందుకో అర్థంకావడంలేదు" విప్లవం లేవదీయడము ప్రభుత్వంయొక్క పని మేము సాధారణ రైతులం" అని మరొక సభ్యుడన్నారు.

ప్రస్తుత పరిస్థితులలో నిరుపయోగమైన సిద్ధాంత సంబంధమైన సమస్యలను తొలగించడానికి వెళ్లి రాష్ట్రంలోని టుంగ్‌చెన్ కమ్యూనులోని యువజన సంఘం సభ్యులు తరుచుగా సమావేశాలు జరుపుతున్నారు.

రష్యా గగనవిహారులు సురక్షితంగా భువికిరాక

మాస్కో, అక్టో 18

నిన్న సోవియట్ యూనియన్ రోదసిలోనికి పంపిన ముగ్గురు గగన విహారులు సురక్షితంగా భూమిమీదికి దిగారు.

భారత కాలమానం ప్రకారము నేటి మధ్యాహ్నం 1-17 నిముషాలకు వీరు ప్రయాణించిన రోదసి నౌక వోస్‌ఖాడ్ సురక్షితంగా నిర్దేశస్థలంలో సోవియట్ యూనియన్‌లో దిగింది

ఈరోసి నౌకలో ప్రయాణించిన ముగ్గురూ ఆరోగ్యంగా ఉన్నారు.

"గ్రామంలో వున్న వారంతా దాదాపు బీదవారే. భూస్వాములూ, గొప్ప రైతులు జిల్లాం పోయింది శాంతిజీవితంలో వర్గపోరాటం ఎందుకో అర్థంకావడంలేదు" విప్లవం లేవదీయడము ప్రభుత్వంయొక్క పని మేము సాధారణ రైతులం" అని మరొక సభ్యుడన్నారు.

ప్రస్తుత పరిస్థితులలో నిరుపయోగమైన సిద్ధాంత సంబంధమైన సమస్యలను తొలగించడానికి వెళ్లి రాష్ట్రంలోని టుంగ్‌చెన్ కమ్యూనులోని యువజన సంఘం సభ్యులు తరుచుగా సమావేశాలు జరుపుతున్నారు.

రాష్ట్ర ఆర్థికమంత్రి డాక్టర్ ఎం చెన్నారెడ్డి ఈనెల 11 వ సోవియట్‌యూనియన్ పర్యటనను పూర్తిచేసుకొని హైదరాబాద్ నగరానికి తిరిగివచ్చారు.

సరసధరలకు పప్పులు, వేరుసెనగ నూనె విక్రయానికి ఏర్పాట్లు

హైదరాబాదు, అక్టోబరు 18

హైదరాబాద్ సికింద్రాబాదు బియ్యం టోకు వర్తకుల సంఘంతో సంబంధం కల 210 ప్రభుత్వకంట్రోల్డు దుకాణాలలో విక్రయింపబడుతాయి:-

కందిపప్పు నెం. 1 కిలో రు. 1-86 పైసలు, కందిపప్పుచిన్నదికిలో రు.1-81 పైసలు, వెనగపప్పు కిలో రు. 1-25 పైసలు, వెనరిపప్పు కిలో రు. 1-5 పైసలు, మినపపప్పు కిలో 98 పైసలు.

మనిషికి రెండు కిలోలవరకు కిలో రు-8 చొప్పున వేరుసెనగనూనె హైదరాబాద్ సికింద్రాబాదు నగరాలలోని ఈడిపోలలో విక్రయింపబడుతుంది;-

1-హైదరాబాదులో ఎం-పి- అనంతసేన ప్రభర్సు ఉస్మాన్‌గంజ్ 2. బుక్‌రామ్ ద్వారకా ప్రసాద్ కిషన్‌గంజ్ 3 శంకరు చెట్టింగ్ కంపెనీ కిషన్‌గంజ్ 4 బాలాజీ చెట్టింగ్ కంపెనీ కిషన్‌గంజ్ 5 లక్ష్మి ఆయిల్ డిపో కిషన్‌గంజ్ 6 ఎ శివరామయ్య కిషన్‌గంజ్ 7 ఓంప్రకాశ్‌గుప్త కిషన్‌గంజ్ 8 పవన్ ఆయిల్ మిల్సు కిషన్‌గంజ్ 9 జాలిచంద్ బజరంగ్‌లాల్ కిషన్‌గంజ్ 10 హజారీలాల్ బన్సీలాల్ పంజేరు గంజ్.

సికింద్రాబాదులో:- 1 గణిసెట్టి లక్ష్మయ్య హిస్సాంగంజ్ 2 గంధాల రాజయ్య హిస్సాంగంజ్ 3 ఆర్-ఈశ్వర రెడ్డి హిస్సాంగంజ్ 4 ఎం. అనంతస్వామి మహాబాలిస్ట్రీట్, 5 జి-మనోహరు మహాబాలిస్ట్రీట్.

ఫతేమైదాన్ స్టేడియము

హైదరాబాదు అక్టోబరు 18

ఫతేమైదానములో ఉన్న స్టేడియమును, పెవిలియనులను ఆంధ్రప్రదేశ్ స్పోర్ట్సు కౌన్సిలు యాజమాన్యమునకు అప్పగించమని పబ్లిక్ వర్క్సు శాఖను రాష్ట్రప్రభుత్వము ఆదేశించినది

ఈ విషయమై చర్చలు ఇటీవల జరిగిన రాష్ట్ర స్పోర్ట్సు కౌన్సిలు సమావేశంలో జరిగినవి- స్టేడియములోని గదులను, దుకాణములను ఇతరులకిచ్చే విషయంలో నిబంధనావళి ప్రస్తుతం రూపొందించబడుచున్నది.

పప్పుధరలకు ఎగుమతి రెగ్యులేషన్ ఉత్తర్వు

హైదరాబాద్, అక్టో 18

భారతప్రభుత్వ ఆహార,వ్యవసాయ మంత్రిత్వశాఖ జారీచేసిన 1964 సం. దక్షిణ రాష్ట్రాల బియ్యం ఎగుమతి రెగ్యులేషన్ ఉత్తర్వును 1964 అక్టోబరు 12వ తేదీ ఆంధ్రప్రదేశ్ గజెటులో ప్రకటిస్తారు.

యీఉత్తర్వు ఆంధ్రప్రదేశ్, కేరళ, మద్రాసు, మైసూరు రాష్ట్రాలకూ కేంద్ర పాలిత ప్రాంతమైన పాండిచెరి ప్రాంతాలకూ వర్తిస్తుంది. ఈఉత్తర్వు వెంటనే అమలులోకివస్తుంది. నిర్ణీత ప్రాంతాలనుంచి బియ్యం ఎగుమతిని యీఉత్తర్వు క్రమబద్ధం చేస్తుంది యీ ఉత్తర్వును అనుసరించి రాష్ట్ర ప్రభుత్వం అనుమతిలేకుండా బియ్యాన్ని ఒక నిర్ణీతప్రాంతంనుండి ఆప్రాంతము అవలి మరొక ప్రాంతానికి ఎవరూ ఎగుమతి చేయరాదు. ఇదే1. ప్రభుత్వం శాఖాపైన, 2.మిలిటరీ క్రెడిట్‌నోట్సు పైన, దానిని అనుసరించి, 3. మనిషికి కిలోగ్రామ్ మించకుండా ప్రయాణీకులు స్వంత వినియోగానికి వెంటతీసుకవెళ్ళే బియ్యంపైన 4. స్వంత సాగుబడిలేక యాజమాన్యం కింద ధాన్యంలో తనఇంటి వినియోగము కోసము సంబంధిత అధికారి జారీచేసిన పర్మిటు అనుసరించి నిర్ణీత ప్రాంతము అవలి ప్రదేశానికి తీసుకవెళ్ళడము వంటి బియ్యం ఎగుమతులకు యీ ఉత్తర్వు వర్తించదు.

ప్రవేశాధికారం, సోదా, జప్తు

యీఉత్తర్వు అనుసరించి హెడ్ క్వార్టేర్సు పోలీసుకు తక్కువగానీ పోలీసు అధికారిగానీ, కేంద్రప్రభుత్వం లేక రాష్ట్ర ప్రభుత్వం అధికారము పొందిన వ్యక్తికిగానీ బియ్యం ఎగుమతి ఉద్దేశించి లేక ఉపయోగించిన మోటారును, వడవను, ఇతరవాహనాలను, స్థలాన్ని వ్యక్తినీ అటకాయించి సోధా చేయడము, ప్రదేశములో నైనా ప్రవేశించడము. సోదా చేయడము, లేక అవిధంగాచేసే అధికారము ఇవ్వడము, యీఉత్తర్వును ఉల్లంఘించినట్లుగా నిఉల్లంఘిస్తున్నట్లుగానీ అనుమానం కలిగినచో అబియ్యాన్ని జప్తు చేయడము లేక జప్తుచేయించడంవంటి అధికారాలు ఉన్నాయి. అటువంటి బియ్యముతోఉన్న ప్యాకేజీలను, వాహనాలను, వడవలను, జంతువులను ఇతర రవాణా బండ్లను బియ్యంతో సహా జప్తుచేసి కోర్టుకు హాజరుచేసే అధికారం కూడా వారికి ఉంది.

యువతి ఆత్మహత్య

యెల్లారెడ్డి, అక్టో 18

మాచపురం శారదా రైస్‌మిల్లులో ముసీంగా పనిచేసే నామ శంకరయ్య సుమారు 18వేల రూపాయలు అపహరించి తమ ఇంటిలో దాచినాడని మిల్లు యజమానులు అనుమానించి అతని ఇంటిలో తనిఖీచేయగా అతని వదినయగు నామ పెద్దలచ్చవ్వ ఈవ్యవహారాన్ని చూచి సహించలేక బావిలో పడి ఆత్మహత్య చేసుకున్నదని తెలుస్తున్నది. పోలీసులు ఈకేసు రిజిస్టరు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

ఎలెక్ట్రానిక్స్ శాస్త్రంలో పరిశోధన నిమిత్తం రష్యా ప్రభుత్వ స్కాలర్‌షిపు

న్యూఢిల్లీ, అక్టో 18

పరిశ్రమలలో విద్యుచ్ఛక్తితో పని చేసే వివిధ సాధనాలకు సంబంధించిన శాస్త్రంలో పట్టభద్రులైనతర విద్యాధ్యయనం, పరిశోధన కొనసాగించేందుకు 1963-64 లో రష్యా ప్రభుత్వం ఇచ్చే స్కాలర్ షిపు నిమిత్తం శ్రీ లక్ష్మీనారాయణ్ చౌధరి ఎన్నిక అయ్యారు.

పద్దెనిమిది వాగెన్ల బియ్యం

నేడు ప్రత్యేక రైలు జంటనగరాలకు సరఫరా

హైదరాబాద్, అక్టో 18

జంటనగరాలలో విక్రయానికయి పద్దెనిమిదివాగెన్ల బియ్యంగల ప్రత్యేక గూడ్సుబండి రేపురాగలదు. ప్రస్తుతం నగరంలోగల బియ్యము నిల్వలు ఒక వారం వరకు సరిపోతాయి ప్రభుత్వ కంట్రోలుదుకాణాలలో సన్నబియ్యం ముతక బియ్యము రెండూకలిపి విక్రయిస్తున్నారు. ఇంతకుముందు సరకం బియ్యం కావలిస్తే అవే అమ్మేవారు.

సరసధర దుకాణాలలోను ప్రభుత్వ కంట్రోలు దుకాణాలలోనుగోధుమను కొద్దిమొత్తంలో అమ్ముతున్నారు. మైదా రవ్వదొరకడంలేదు. మధ్యరకం బియ్యమనే పేరుతో ఉప్పుడు బియ్యం కార్డులుగల వారికి అమ్మబడుతున్నవి.

సీలోన్ భారతీయ సంతతి పౌరుల గూర్చి సంప్రదింపులు

అక్టోబరు 22న ఢిల్లీకి సిలోన్ ప్రధాని శ్రీమతి బండారు నాయకే రాక

కొలంబో, అక్టోబర్ 18

సిలోని భారతీయ వారసత్వం గల పౌరులగూర్చి భారతప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి సిలోన్ ప్రధాన మంత్రి శ్రీమతి సిరిమావో బండారు నాయకే ఢిల్లీలో జరుపనున్న సంప్రదింపులందు పాల్గొనే నిమిత్తం సిలోన్ విదేశ వ్యవహారాల మంత్రాంగ కార్యదర్శి ఎన్.క్యు దియాస్ మరో ఇద్దరు సిలోన్ అధికారులు ఈ నెల 19 వ భారత దేశానికి బయలుదేరుతున్నారు.

అక్టోబర్ 22 న లండన్ నుండి ఢిల్లీకి సిలోన్ ప్రధాన మంత్రి శ్రీమతి బండారునాయకే ఆమె పార్లమెంట కార్యదర్శి ఫెలిక్ అదఎయాస్ బండారు నాయకే తోడుకుంటారు. భారతప్రభుత్వ తామన్ వెల్తు వ్యవహారాల కార్యదర్శి సి. ఎస్. ఝా శ్రీ ధియాస్‌ను ప్రధానులస్థాయి చర్చలలో తోడ్పడేందుకు ఢిల్లీకి కొన్నిరోజులముందుగా రమ్మని ఆహ్వానించారు. సిలోన్‌లోని యునైటెడ్ నేషనల్ పార్టీ నాయకుడు డి.ఎస్.సేనానాయకే కూడా ఈ సంప్రదింపులందు పాల్గొనవచ్చని తలచబడుతున్నది. ఈ సంప్రదింపుల సందర్భంగా నే నేడు సిలోన్‌లోని భారత హైకమిషనరు ఢిల్లీకి బయలుదేరారు,

విద్యుచ్ఛక్తి-రైలు ప్రమాదంలో 4 గురి మృతి

28 మందికి గాయాలు

బొంబాయి, అక్టోబర్ 18

దక్షిణ బొంబాయి ఆగిఉన్న ఎలక్ట్రిక్ ట్రయిను వెనుకభాగానికి మరో ఎలక్ట్రిక్ రైలు గుద్దు కోవడం వల్లరు ప్రయాణికులు మరణించారు; మరో 28 మంది గాయపడినారు. పశ్చిమ రైల్వే సబర్బన్ సెక్షన్‌కై ఈ ప్రమాదం జరిగింది.

అక్టోబరు 16 వ తేదీన వేతనంతో కూడిన సెలవు

హైదరాబాద్, అక్టో 18

1951 వ సం. ఆంధ్రప్రదేశ్ [తెలంగాణా ప్రాంతం] దుకాణాలు, వ్యవస్థల చట్టం అనుసరించి యీచట్టము అమలులోఉన్న ప్రాంతాలలోని దుకాణాలు, వ్యవస్థలలోపనిచేసే పనివారందరికి దసరా మరుసటిరోజైన 1964 అక్టోబరు 16 వ తేదీన జీతంతోకూడిన సెలవుదినంగా ప్రకటించబడింది. అందువల్ల దుకాణాలు, వ్యవస్థల యజమానులు ఆరోజున తమపనివారందరికీ జీతంతోకూడినసెలవుఇవ్వాలనివిజ్ఞప్తి.

దారుషఫావద్ద ఒకరికి కత్తిపోటు

హైదరాబాదు, అక్టో 18

నిన్న దారుషఫా బస్ రోడ్డు వద్ద మున్సిపల్ కార్పొరేషన్ ఆఫీసులో పనిచేసే నాగభూషణం అనుగుమాస్తాను ఎవరో ఒకరు కత్తితో పొడిచారు. నాగభూషణం ఉస్మానియా ఆస్పత్రిలో చేర్చబడినారు.

నాగభూషణం కార్పొరేషన్‌లోని తోటి ఉద్యోగి రాఘవరావు మోటారు సైకిలువెనుక కూర్చొని వెళ్లుచుండగా బస్ రోడ్డు వద్ద రోడ్డు బ్లాక్ అయినందున ఆగవలసి వచ్చింది. అక్కడ ఆగిఉన్న సైకిలు రిక్షాపుండి ఇద్దరు దిగివచ్చి అందులో ఒకరు నాగభూషణాన్ని కత్తితో పొడిచి పారిపోయారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

నేడు రాష్ట్రపతి హైదరాబాదు రాక

భారత రాష్ట్రపతి డా॥సర్వేపల్లి రాధాకృష్ణన్ .9.4 అక్టోబరు 14 వతేదీ ఉదయము 11-40 గంటలకు న్యూఢిల్లీనుంచి ఐ-ఎ-ఎఫ్-విమానంలో బేగంపేట విమానాశ్రయానికి వస్తారు- విమానాశ్రయంలో స్వాగత సన్మానము తర్వాత గవర్నరుతో కలసి కారులో రాజభవనము చేరుకుంటారు-

అక్టోబరు 15వ తేదీన ఉదయము 9-00 గంటలకు ఇ-యం-ఇ- కేంద్రం పరేడు మైదానములో సైనిక పరేడును పరిశీలించి పతకాలను -కలర్సు- ప్రదానము చేస్తారు- సాయంత్రము 4-30 గంటలకు రాజభవనములో రాష్ట్రపతి గౌరవార్థము గవర్నరు తేనీటి విందు ఇస్తారు- సాయంత్రము 6-50 గంటలకు రాధాకిషన్ బాలస్వస్థాలయమును ఆయన సందర్శిస్తారు- సాయంత్రం 6-35 గంటలకు రవీంద్రభారతిలో జరిగే సర్- ఆర్- వెంకటరత్నం నాయుడు వర్ధంతి ఉత్సవాలకు అధ్యక్షత వహిస్తారు.

హైదరాబాదు పర్యటన ముగిసిన తర్వాత రాష్ట్రపతి అక్టోబరు 16 వ తేదీన ఉదయము 8-00 గంటలకు బేగంపేట విమానాశ్రయము నుంచి బయలుదేరి న్యూఢిల్లీ వెళ్తారు- ....

ప్యారిస్, అక్టో 18

ఆఫ్రికాలో తన ప్రభావాన్ని విస్తరించడానికిగాను కమ్యూనిస్టుచైనా ప్రయత్నిస్తున్నదని కాంగో ప్రధాన మంత్రి శ్రీ పోంబేగతరాత్రి ఇక్కడ అన్నారు.

అధునాతన ఆకర్షణీయ దుస్తులు

రానున్న పండుగలకు అందమైన డిజైనులు, అధునాతన స్టయిల్‌లోగల బుష్‌షర్ట్స్, ఫుల్‌షర్ట్స్, ప్యాంట్స్, బాబాసూట్స్, ఫ్రాక్స్ కొనండి

* టెరికాట్ * నూలు మరియు * సిల్కులలో

ప్రముఖ మిల్స్‌యొక్క వస్త్రము నుండి

రామ్ డ్రెసెస్ చే

తయారు చేయబడినవి.

RAM DRESSES

మీ పట్టణంలో సమీపమునగల రెడీమేడ్ డీలర్‌ను సంప్రదించండి

షోరూమ్స్

సుల్తాన్ బజార్ క్రాస్ హైద్రాబాద్ 652, రాష్ట్రపతిరోడ్, సికింద్రాబాద్

తయారు చేయువారు: ఎస్. బి. రామ్ అండ్ కంపెని హైదరాబాద్-20.

మీరు బలహీనత కల్గి యున్నారా!

బలము ఉత్సాహము యౌవనము పొందుటకు గానీ, స్త్రీ పురుష సంబంధ రహస్య సుఖ సంతోష వ్యాధుల నివారణ కొరకు గానీ మీరు స్వయంగా వెంటనే డా॥ రాజ్‌పుత్ (గవర్నమెంట్ రిజిష్టర్డు) గారిని వేళలు ఉ॥ 8-00 గం. నుంచి రాత్రి 8-00 గం. వరకు సంప్రదించండి.

జగజీత్ డిస్పెన్సరీ

న్యూ ఆగాపురరోడ్,
నాంపల్లి, హైద్రాబాద్.

సాధారణ మహిళలచే ఆల్పెస్ పర్వత ఆరోహణ

మ్యూనిక్ (డాడ్). అక్టో 13

గ్రిన్‌డిల్‌వాల్డ్ సమీపంలో బెర్న్ ఆల్ప్స్‌లో వున్న 10,000 అడుగుల ఎత్తయిన ఈగర్ ఉత్తరపు గోడను 82 సంవత్సరాలుగల డైసీవూగ్ అనే ఆమె ప్రప్రథమంగా ఎక్కగలిగింది ఆమె సహచరుడుగా 24 సంవత్సరాల వయస్సు ఇంజనీరు వెర్నర్ బిట్‌నర్ పైకి వెళ్ళారు. వీరిద్దరూ మ్యూనిక్ వాసులే. వీరిని చెలిస్కోపులలో చూడడానికి చేరిన ప్రేక్షకులు ఎంతో భయాందోళనలతో వీరి ఆరోహణా క్రమాన్ని పరిశీలించారు.

ఈ గోడ చాలా ప్రమాదకరమైనదిగా ప్రసిద్ధిచెందింది. దీనిని ఎక్కడానికి ప్రయత్నించిన 26 మంది ఇప్పటికి మరణించారు అయితే వీరిద్దరూ మూడు రోజులలో 6,400 అడుగుల ఎత్తుకు చేరగలిగారు. మ్యూనిక్ పర్వతారోహణ సహాయకుడు టోనీ హిబిలర్ పశ్చిమ దిశగా ఈ పర్వతాన్ని ఎక్కి వెళ్ళి, ఈగర్ శిఖరంమీద నిలబడి, విజయం సాధించిన ఇద్దరు సాహసికులకు స్వాగతం చెప్పారు. వీరు మగ్గురూ కలిసి పశ్చిమకొస నుంచి కిందికిదిగివచ్చారు. వచ్చిన వెంటనే డైసీవూగ్ ప్రథమంగా స్నానాన్ని, ఒక సీసా బీరును, కేశాలంకరణను కోరింది.

ఈ మ్యూనిక్ సుందరి అసలు పర్వతారోహకురాలుకాదు. ఆమె బాల్టికులో జన్మించింది. అక్కడే పెరిగింది. 1944 శరణార్థులతోపాటు జర్మనీకి వచ్చి 1952 నుంచి మ్యూనికులో నివశిస్తూ, ఒక యంత్ర కర్మాగారంలో పనిచేస్తూవుంది. ఆమెకు క్రీడారంగం పట్ల ఉత్సాహం మెండు. మూడేళ్ళ కిందట డోలోమిటిస్‌ను సాహసించి ఎక్కింది. స్కీ-టూర్సుచేసింది మ్యూనికులోని ఆల్పెస్ క్లబ్బులో సభ్యురాలుగా చేరింది. కార్యదర్శిని అయింది. బవేరియా పోటీలలో స్వర్ణపతకం సంపాదించింది. ఇప్పటికి ఆమె గెల్చిన టోఫీల సంఖ్య 50.

డైసీ తల్లికి తనబిడ్డ ఆరోగ్యంపట్ల, జీవితంపట్ల ఎలాంటి అనుమానంలేదు. గత శీతాకాలంలో డైసీ ఒక టి.వి. ఫిల్ము ద్వారా ఈగల్ పర్వతాన్ని చూసింది. దీనిని కూడా ఎక్కగలనని ప్రతిజ్ఞ చేసింది. తల్లి ఎంతవారించినా వినలేదు. సహచరులు చేసిన హెచ్చరికలను మన్నించలేదు. 1962 జూలైలో ఇద్దరు మహిళలు ఈ పర్వతారోహణలో విఫలమైనారని ఆమెకు తెలుసు. అనాడు వాతావరణం అనుకూలించకపోవడం వారి వైఫల్యానికి కారణం.

ఇప్పుడు డైసీ దీక్షతో ఆల్పెస్ పర్వతారోహణచేసి ఘనమైన కీర్తిని సంపాదించింది. ప్రపంచంలోని పత్రికలన్నీ ఈబాలిక సాహసాన్ని వివరంగా ప్రచురించాయి. ఆమె ఇంకా కొన్ని పర్వతారోహణలు చేయదలచుకున్నది. కాని అందులో ఈగర్ ఉత్తర శిఖరం మాత్రం లేదు.

....—

ప్రభుత్వ సహాయంపై శ్రీ వి.పి. విమర్శ

హైదరాబాదు, అక్టో 14

రాష్ట్రముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానంద రెడ్డి ప్రకటించిన శాశ్వతిక సహాయం సరిపోదని శాసన మండలి సభ్యుడు శ్రీ వి.పి. రాఘవాచారి నిన్న ఇక్కడ అభిప్రాయాన్ని వెలిబుచ్చారు.

రు 90వుండి రు 800వరకు జీతాలు గల ఉద్యోగులకు సంబంధించి రాష్ట్రముఖ్యమంత్రి ప్రకటించిన దానికి మరియు వాస్తు ప్రభుత్వం తన ఉద్యోగులకు ప్రకటించిన కరువుభత్యానికి ఇంకనూ రు.6-4-0 నుండి 18 రూపాయల మేరకు వ్యత్యాసముందని ఆయన ఒక ప్రకటనలో ప్రస్తావించారు.

ఎక్కువజీతాలుకలవారి విషయములో ఈ వ్యత్యాసం రు.40 మేరకు ఉందనీ ఆయన అన్నారు. పేకమీషను నియామకంపట్ల హర్షాన్ని వెలిబుచ్చారు.

చాంద్రమానము తేది సం॥ఆశ్వయుజ శు॥ అష్టమి ఉ॥11-37 ఉత్తరాషాఢ రా॥ 12-27 ఉ॥వ॥ 6-3 8 మొ॥ 8-25 వరకు పున॥ తె॥ వ॥ 4-49 నుంచి మహానవమి (శాలివాహన శకము: 22-7-1886) 14-10-1964 బుధవారము

గోలకొండపత్రిక

ఫోన్ నెం 3 2 0

14 అక్టోబర్ 1964
బుధవారము

జాతీయభాషా ఆవశ్యకత

—×—

విద్యా విషయాలకు సంబంధించిన కేంద్ర సహాసమితి సమావేశము ఇటీవల బెంగుళూరులో జరిగినది. బెంగుళూరులో జరిగిన యీ సమావేశములో మాట్లాడుచు కేంద్ర విద్యాశాఖమంత్రి శ్రీ యం. సి. చాగ్ల నేడు మన దేశము యెదుర్కొంటున్న భాషా సమస్యను ప్రస్తావించినారు. వివిధ స్వరూపాలలో విద్యారంగములో తదితర రంగాలలో మనకు జాతీయ జీవనములో యెదురగుచున్న భాషా సమస్యను గూర్చి కేంద్ర విద్యాశాఖ మంత్రి శ్రీ యం. సి చాగ్ల బెంగుళూరులో జరిపిన సలహా సమితి సమావేశములో సాకల్యముగా చర్చించినారు. మన దేశములో నేడు మన యెదుటనున్న భాషా సమస్య చాల క్లిష్టమయినదనీ, క్లిష్టమైన ఈ సమస్యను చూచి చూడనట్లు ఊరుకొనడము వలన లాభము లేదనీ, యీ భాషా సమస్యను యెదుర్కొనక తప్పదని శ్రీ యం. సి. చాగ్ల స్పష్టీకరించినారు; శ్రీ చాగ్ల చేసిన ఈస్పష్టీకరణ చాల ముఖ్యమైనది; దేశములోని విద్యావేత్తలు, విద్యారంగమునకు సంబంధించిన వారు, రాజకీయ వాయకులు కేంద్ర విద్యామంత్రి శ్రీ చాగ్ల బెంగుళూరులో జరిగిన కేంద్ర సలహా సమితి సమావేశములో భాషా సమస్యను గూర్చి వెల్లడించిన విషయాలను జాగ్రత్తగా గమనించవలసి యున్నది.

అన్ని భాషలను యేకీకృతము చేసి సమైక్య పరచెడి ఒక భాషలేని సమయాన దేశాన్ని వివిధ ప్రాంతీయ భాషల క్రింద విభజించినచో దేశములో భాషా విషయకమైన అరాజకము, అస్వస్థపరిస్థితి, గందరగోళము ఏర్పడవచ్చునని శ్రీ చాగ్ల అభిప్రాయ పడినారు. శ్రీ చాగ్ల వెల్లడించిన యీ అభిప్రాయము సత్యానికి చాల దగ్గరగానున్నది; యీ అభిప్రాయముతో దేశములోని అత్యధిక సంఖ్యాకులు యేకీభవించ గలరనుటలో ఎంత మాత్రము సందేహములేదు. దేశములోని అన్ని భాషలకు మధ్య సూత్రము వంటి ఒక ఉమ్మడి భాష, ఒక జాతీయ భాష లేక పోయినచో దేశములోని వివిధ రంగాలలో జాతీయ భావానికి, జాతీయ సమైక్యతకు భంగము వాటిల్లగలదు. అంతేకాక దేశపు మొత్తానికి ఒకేఒక "లింకు" భాష ఉండవలసిన ఆవశ్యకతను యెవరును కాదనలేరు. ఆంగ్లేష్ అయినప్పటికిని, హిందీ అయినప్పటికిని లేక మరేయితరభాష అయినప్పటికిని మనకొక జాతీయ భాష అత్యంతావశ్యకము. మనము యెన్నిక చేసుకొనే యీ జాతీయ భాష అంతర్జాతీయ అవసరాలకు గూడా తగినట్టుగా ఉన్నచో మరింత మంచిది; ప్రస్తుతము హిందీ భాష జాతీయ అవసరాలకే పనికి రాకుండా ఉన్నది; అందుచేత హిందీభాష ఇప్పుడు అంతర్జాతీయ అవసరాలకు ఉపకరించ గలదనుకొనలేము.

నేటి మనదేశ అవసరాల దృష్ట్యా మరికొంతకాలము ఇంగ్లీష్‌భాషనే మనము దేశములోని వివిధ భాషల మధ్య ఉమ్మడి భాషగా కొనసాగించుకొనడము సమంజసముగా నుండగలదు. ఇంగ్లీషు భాష అంతర్జాతీయముగా గూడ మన అవసరాలను తీర్చగలదు. బెంగుళూరులో జరిగిన కేంద్ర విద్యా సలహా సమితి సమావేశములో మాట్లాడుచు కేంద్ర విద్యామంత్రి శ్రీ యం. సి. చాగ్ల మనదేశములోని విశ్వ విద్యాలయాలన్నిటిలోను ఒకే ఒక భాషను ఉపయోగించడము శ్రేయస్కరమని చెప్పినారు. శ్రీ చాగ్ల చెప్పినట్లు దేశములోని విశ్వ విద్యాలయాలన్నిటిలోను ఒకే భాషలో విద్యాబోధన జరుగడము జాతీయ సమైక్యత, ప్రయోజనాల దృష్ట్యా చాల అవసరము. ఈరోజు మనదేశములోని విశ్వ విద్యాలయాలన్నిటిలోను బోధనాభాషగా నుండగలిగినది ఇంగ్లీషుభాషయే. కనుక ఏవిధముగా చూచినప్పటికిని ఇంగ్లీషును మనము మరికొన్ని సంవత్సరాలు అధికార భాషగా విశ్వ విద్యాలయ భాషగా కొనసాగించక తప్పదు. ప్రాంతీయ భాషల అభివృద్ధి జరుగవలసినదే; ప్రాంతీయ భాషల అభివృద్ధితో పాటు ఒకజాతీయ భాష అభివృద్ధి గూడ జరుగవలసి యుండునని కేంద్ర విద్యామంత్రి శ్రీ యం. సి. చాగ్ల ఉద్బోధించినారు. దేశములోని వివిధ రంగాలయందు సమైక్యతా శక్తిగా ఉపకరించెడి జాతీయభాష అవశ్యకతను గూర్చి ప్రత్యేకముగా చెప్పవలసిన పనిలేదు శ్రీ చాగ్ల చెప్పినట్లు భాషాసమస్య యెంత వివాదాస్పదమైన దైనప్పటికిని దానిని మనము యెదుర్కొనక తప్పదు.

అంతర్జాతీయ సంస్కృతి: నెహ్రూ ఆదర్శాలు

భారతదేశం బ్రిటిష్ పాలనలో వున్న రోజుల్లో కారాగార శిక్షఅనుభవిస్తూనే, జవహర్‌లాల్ నెహ్రూ ముఖ్యమైన గ్రంథాలన్నిటినీ రచించారు.

మామూలు మీసాల వయస్సు బక్కపలచగా వుండేవారు. ఆయన ఆలోచనలన్నీ మానవాళి భవితవ్యాన్ని గురించే ప్రపంచవ్యాప్తంగా తాము సంపాదిచుకున్న విలువలను పదిలపరుచుకునేందుకు బ్రిటిష్ సామ్రాజ్యాధినేతలు ప్రథమ ప్రపంచ సంగ్రామములో పాల్గొంటూండగా, రాజకీయ స్వాతంత్ర్యం కోసం మన జాతి రత్నాలు పోరాటం సలుపుతున్న రోజులవి.

సదా ఊహాలోకంలో విహరించే ఈ రాజకీయజ్ఞ దీవర్తితకుపరిణామాలతీరును మనస్సులోనే సమీక్షించడము ప్రారంభించారు క్రూరమైన గతాన్నీ పాశ్చాత్య పాలకులు మన గడ్డలో అడుగుపెట్టకపూర్వం, మనదేశములో నెలకొనివున్న భూస్వామ్య వ్యవస్థ దుష్ట పరిణామాలనూ అవగాహన చేసుకోవాలని ఆయన కోరిక.

అస్తవ్యస్తమైన వర్తమానములోంచి ఉజ్జ్వలమైన భవిష్యత్తును తీర్చిదిద్దాలనే ఆయన తపన. తానూ ఒకమానవునిగా కాలగమనాన్ని నిశితంగా పరిశీలిస్తూ, కాలచక్రప్రభావాన్ని అవగాహనచేసుకుంటూ కాలకాలికల ఉపయోగార్థం తన కుమార్తె ఇందిరకు లేఖల రూపములో సరళభాషలో "ప్రపంచచరిత్ర" అనే పుస్తకాన్ని వ్రాశారు. ఈ కథనం ఆయన మనస్సులో సాగినన ఘర్షణకు ప్రతిబింబం.

ఆ తరువాత వెలువడిన గ్రంథము ఆత్మకథ. ఇంకా స్వేచ్ఛకోసం పాకులాడుతున్న, దీనావస్థలో వున్న దేశములో ఒక యాత్రికుని మోస్తరుగా జవహర్‌లాల్ కనిపిస్తారు యీ గ్రంథములో. ఈసుదీర్ఘమైన స్వాగతంలో ఆయన చైతన్య స్రవంతిమనకు దోధకతమవుతుంది. ప్రపంచ ప్రజల బాధలన్నీ తన బాధలుగానే భావించే విశాలదృక్పథం ఆయనది. తోటి మానవులను అణగదొక్కే వరరూప రాక్షసుల అధికారదాహం సహించలేని తత్వం ఆయనది. మానవకళ్యాణ సాధనకు తాను నిర్దేశించుకొన్న ఆదర్శాలను ఆత్మ విమర్శ చేసుకొంటూ ఆచరణలో పెట్టడం ఆయన తత్వం.

భారత దర్శనం

రెండవ ప్రపంచ యుద్ధం జరుగుతున్న రోజులలో జవహరులాల్ నెహ్రూను బ్రిటిష్ పాలకులు మళ్ళీ జైలుకు పంపారు. అప్పుడు వెలువడింది "భారత దర్శనం" అనే గ్రంథం. భారత చరిత్రను గురించిన ప్రతి ముఖ్యాంశాన్నీ తుణ్ణముగా అవగాహన చేసుకొనే ప్రయత్నమే యీ గ్రంథరచన. సనాతనమైన మన ప్రాచీన సంస్కృతి నుంచీ, పూర్వ సంప్రదాయాల నుంచీ ఉత్తమమైన, ఉదాత్తమైన అంశాలను స్వీకరించిఅర్థరహితమైన, మూఢమైన హంశాలను, భాగాలను నిరాకరించారు. మానవతావాదాన్ని సరిపుష్టంచేసే భావనా పరంపరకు మార్గదర్శకుడయ్యారు. జవహరులాల్.

స్వదేశంలో దీనావస్థలో వున్న ప్రజానీకాన్ని గురించి వారి సంక్షేమాన్ని గురించీ ఆయన అహర్నిశలు వ్యథ చెందుతూ వున్నా, సర్వప్రపంచానికీ వర్తించే పరిష్కారమార్గాలను సాధించాలనే ఆయన ఉద్దేశ్యం, పుక్కిటి పురాణాలను గురించీ, కట్టుకథలనుగురించీ విరామం లేకుండా మాట్లాడే వారివలె కాక, నెహ్రూ మానవ సంక్షేమమే మౌలిక సత్యమని, పరమ సత్యమని గుర్తించినట్లు ఆయన గ్రంథాలను తుణ్ణంగా చదివి, భావాలను ఆకళింపు చేసుకొన్నవారికి తెలుస్తుంది. దేశాలన్నీ వసుధైక కుటుంబంలో భాగాలని, నదులు సముద్రాలు అనాకామార్గాలు — ఇవి దేశాలను విడదీసే హద్దులు కావని, ఒకదానితో ఒకటి కలిపే అనుబంధాలని ఆయన భావం.

ముల్కరాజ్ ఆనంద్

జవహర్‌లాల్ మానవ చరిత్రను పూర్తిగా మథించారు. రారాజుల జయాలను గురించి, అపజయాలను గురించి, దివానుల కపట నాటకాలను గురించి, రాజనీతిజ్ఞుల దోపాలను గురించి, రాజవంశాల సామ్రాజ్య కాంక్షను గురించి ఆయన తుణ్ణంగా చదివారు. కుట్రలు, యుద్ధాల మూలకంగానే అవి పతనమైన విషయము కూడా ఆయన గుర్తించారు.

గతచరిత్రలో మానవాళిని పీడించిన ఈతిబాధలతో ప్రధానమైనది యుద్ధమే నని ఆయన గట్టి విశ్వాసం.

స్వాతంత్ర్యావతరణ

1947లో భారతదేశానికి స్వాతంత్ర్యం సిద్ధించడంతో ఆయన రాజనీతికి దౌత్య వ్యవహారాలకూ తానునమ్మిన సూత్రావళిని అన్వయించ ప్రారంభించారు. గత పరిహేళ్ళలోనూ సాగిన కృషిని, ఆయన అంతకుముందు పావు శతాబ్ది కాలంలో సాధించ తలపెట్టిన ఆశయాల సాఫల్యానికి జరిగిన ప్రయోగ పరంపర అని వర్ణించవచ్చును.

నాటి భారతమేధావులు వ్యక్తిగత ప్రయోజనాలకూ, సాంఘిక భేదతకూమధ్య సమన్వయం సాధించలేక పోయారు. ప్రపంచ సంఘర్షణలకు వారు తరుచు దూరంగానే వుంటూ వచ్చారు. సైద్ధాంతిక చర్చలతోనే కాలం గడుపుతూవుండేవారు. ఆ విధముగా గడచిన శతాబ్దంలో మేధావి వర్గం సామాన్య ప్రజానీకంతో సంబంధాలు నెరపుకోలేకపోయింది- దేశములో నిర్ధనులూ, అమాయకులూ, దళితులూఅయిన ప్రజావర్గాల ఆశలనూ, ఆశయాలనూ తెలుసుకోలేకపోయారు. కాని, జవహర్‌లాల్ సామాన్య ప్రజానీకంతోనే ఉత్తేజాన్ని పొందుతూ స్వీయ ఉదాత్తాశయ సిద్ధికి కృషి సాగించారు. ఆయన యిలా అన్నారు:

"కోట్లాది భారతీయుల మనసులలో ఏభావాలు మెదలుతున్నాయో, వారి ఆశలూ, కోరికలూ ఏమిటో, వారి తెప్పరాని కష్టాలూ, వ్యక్తంచేయని ఈతిబాధలూ ఏమిటో తెలుసుకోవాలని నేను ప్రయత్నిస్తున్నాను. చూచాయగా నాకవి అవగతమయ్యాయి. దేశంలో కోట్లాది ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల తీవ్రత ఎట్టిదో నేను గుర్తించగలిగాను."

సామరస్యం, దయ-యివే వివిధ మతాల సారమని కోడీకరించి, ప్రతి ఒక్కరూ గౌరవ జీవనం సాగించగలిగేందుకు దోహదంచేసే పరిస్థితులను ఆయన కల్పించ ప్రయత్నించారు.

భారతదేశమే కాని, యితర దేశాలే కాని రెండు రాజ్యకూటములలోనూ చేరకుండా అలీన విధానాన్ని అనుసరించడం సముచితమే అని అని కితాబు లిచ్చాయి.

సమాజములో ప్రతివ్యక్తికి గౌరవ స్థానముండాలని ఆయన అశాంత ఆదే ఆయన తపన. భారత ప్రజా సంక్షేమ సాధనకు ఆయన జీవితాంతం కృషి సలుపుతూనే వున్నారు భారత ప్రజలంటే ఆయనకు అమితమైన ప్రేమ, అభిమానమూను. అలాగే, సమస్త భారత ప్రజానీకానికి ఆయనపై ఎంతో ప్రేమ, గౌరవాలువున్నాయి. ఆయన మానవతా సందేశం ప్రపంచ పరివ్యాప్తమయింది.

వసుధైక కుటుంబం

ప్రపంచమంతా ఒకే ఒక కుటుంబ మనిమనుషులపాలిసులభావన. అదేనెహరూ విదేశాంగనీతికి జీవగర్ర. ప్రపంచంలో శాంతిని నెలకొల్పి ఏకప్రపంచ వ్యవస్థ స్థాపన లక్ష్యసాధనకు నెహరూ అవిరళకృషి సలిపారు

గతంలో ఐరోపాదేశాలలో జాతీయవాదం ప్రబలిదంతే అందుకు కారణము సామ్రాజ్య విస్తరణ కాంక్ష అనీ, అయితే, ఆసియా, ఆఫ్రికా దేశాలలో యిటీవల చెల్లిరుగుతున్న ప్రజాస్వామ్యానికీ, జాతీయోద్యమాలకూ లక్ష్యం రాజకీయ, సాంఘిక ఆర్థిక స్వాతంత్ర్యసముపార్జనేనని జవహర్‌లాల్ గుర్తించారు సార్వభౌమాధికారము పొంది, దానిని అనుభవించిన ప్రజలే తిరిగి దానిని త్యజించగల శక్తి నిపొందివుంటారని ఆయన నమ్మకము. అందుకే జాతీయ వాదానికీ, వసుధైకకుటుంబభావనకూ మధ్య వరస్పర వైరుధ్యంవుందని ఆయన అనుకోలేదు.

కాంగోలో అలజడులు యుద్ధానికి దారితీయకుండా చూసే బాధ్యత ఇండియా, రష్యా, అమెరికా, బ్రిటను ఫ్రాన్సుదేశాలదని ఆయన ఉద్దేశము. ప్రపంచంలో ప్రతివ్యక్తి సుఖముగా జీవించగలిగేటట్లు చూడడమే మానవుని ఆదర్శం కావాలన్న మహాత్మా గాంధీ సూక్తిని ఆయన తరుచుగా ఉల్లేఖిస్తూ వుండేవారు. ఇది దుస్సాధ్యమే కావచ్చు. కాని చిత్తశుద్ధితో కార్యోన్ముఖులం కావాలని ఆయన ఉద్బోధ.

మారణహోమానికి దారితీసే అణ్వస్త్రాల తయారీని నిషేధించాలని మానవాళి ఆరోగ్యానికి ముప్పు తెచ్చిపెట్టే అణ్వస్త్ర ప్రయోగాలను నిలువు చేయాలనీ ఉద్బోధించిన ప్రముఖ రాజనీతిజ్ఞుడతో నెహ్రూ మొదటివారు.

జవహర్‌లాల్ నెహ్రూ విశ్వమానవ కళ్యాణానికి జీవితాంతము పాటుపడిన కరుణామూర్తి, మహామానవతావాది. సర్వ మతాభిమాని వివిధ దేశాల మధ్య విభేదాలెన్ని వున్నప్పటికీ వసుధైక కుటుంబ స్థాపన సాధ్యమేనని మనస్ఫూర్తిగానమ్మిన విశ్వశ్రేయోవాది నవభారత నాగరకతకుఆయన వైతాళికుడు.

(ఆకాశవాణి సౌజన్యంతో)

మానవనిర్మితనక్షత్రాలు దీప గృహాలు

బంగాళాఖాతంలో మధ్యగా వున్న పెటోలియం ఆవిరి దీపాలనూ, వత్తి దీపాలు మొదలైన వాటినీ యిదివరకు వాడుతుండేవారు- కండ్లా రేవులో కొత్తరకపు రాడారు పరికరాన్ని అమర్చారు- ప్రపంచంలో మరెక్కడా యిటువంటి పరికరం లేదు- అంతే గాకుండా పశ్చిమకోస్తాలో విద్యుదయస్కాంతపు సిగ్నల్స్‌ను గూడా అమర్చారు-

ఈ పరికరాల్లో కొన్ని ఆసియాలో మరెక్కడా లేవు- సులభంగా నౌకలు కలకత్తా రేవుకు చేరుకోగలగటానికి గాను ఈ రేవులో యిప్పుడు రేడియో సహాయ పరికరాలతో డక్కా నావిగేటర్ చెయిన్‌ను ఉపయోగిస్తున్నారు- ఈ డక్కా చెయిన్‌లో "ప్రధాన" కేంద్రం ఒరిస్సాలో బాలాసోర్ వద్ద యేర్పాటు చేయబడుతుంది- ఈ కేంద్రానికి మూడు "అనుబంధ" కేంద్రాలుంటాయి- నౌకాయానంలో సహాయం చేసే యిటువంటి యంత్ర పరికరాలనే పశ్చిమ కోస్తాలో అమర్చారు- బొంబాయి రేవులోనూ, కచ్‌సింధు శాఖ ప్రాంత లోనూ యిటువంటి పరికరాలనే యేర్పాటు చేశారు-

దీప గృహాన్ని నిర్మించటమంటే, ఎంతో కష్టంతో కూడిన పని- ఇంజినీరింగ్ రంగంలో యిది అద్భుత విశేషమనే చెప్పాలి- కచ్‌సింధుశాఖ ముఖద్వారంవద్ద ఒక దీపగృహాన్ని నిర్మించవలసి వచ్చినపుడు, ఆనేక కష్టాలు యెదుర్కొనవలసి వచ్చింది- పునాదులు వేయటానికి అక్కడ నాతి ప్రదేశం లభ్యపడకపోతే కృత్రిమంగా ఒకచిన్న దీవినుటిది యేర్పరచి, దానిమీద ఈ దీపగృహాన్ని నిర్మించవలసి వచ్చింది- అండమాన్ దీవులలో మానవసంచారం లేని ప్రాంతాలలో 100 అడుగులు ఎత్తుండే ఇనుప దీప స్తంభాలను యేర్పాటు చేయటానికి ఎంతో కష్టపడవలసి వచ్చింది- రాళ్లను కొండల మీదకు మోసుకు పోవలసి వచ్చేది-

దీప గృహాలను నిర్మించే సిబ్బంది ఇటువంటి కష్టమైన పనులను నిర్వహించ గలుగుతున్నారంటే ఇందుకు వారికి ప్రత్యేకముగా శిక్షణ ఇవ్వబడుతుంది. దీపగృహాలను రూపొందించటము, వాటిని నిర్వహించటము ఈ విషయాలలో పరిశోధనలు జరపటం, మొదలైనవన్నీ వారికి నేర్పుతారు. ఇందుకోసమని కలకత్తాలో శిక్షణ కేం

(8 వ పేజీ చూడుడు)

ప్రజల సమస్యల అవగాహనకై మంత్రులకు జిల్లాల కేటాయింపు

హైదరాబాదు, అక్టో 18

గ్రామ ప్రాంతాల స్థానిక సమస్యలను అవగాహన చేసుకొనడానికి రాష్ట్రమంత్రులు త్వరలోనే పర్యటనలు ప్రారంభిస్తారు. నవంబరు 18న రాష్ట్ర అసెంబ్లీ సమావేశము అయ్యేముందు మంత్రులు తమ పర్యటనను పూర్తిచేసుకోవాలని ఆశించబడుతున్నది. ఆయా మంత్రులకు ఈక్రింది జిల్లాలు కేటాయించబడినవి.

ముఖ్యమంత్రి-మహబూబ్‌నగర్, నల్లగొండ, రెవిన్యూమంత్రి రామచంద్రారెడ్డి-గుంటూరు, నెల్లూరు, ఆర్థికమంత్రి రెన్నారెడ్డి-కర్నూలు, కడప. ఎ.సి. సుబ్బారెడ్డి-తూర్పు పశ్చిమ గోదావరి. అహమ్మద్ అలీ ఖాన్-మెదకు, శివరాము ప్రసాదు-వరంగల్లు, డాక్టరు లక్ష్మీనర్సయ్య-చిత్తూరు, టి రామస్వామి కృష్ణా, ఖమ్మం, యమ్. ఆర్. అప్పారావు విశాఖపట్నం, పి వి. నరసింహారావు అనంతపూరు, అలపాటి వెంకటయ్య శ్రీకాకుళం. శ్రీమతి. ఎన్. సదాలక్ష్మి హైదరాబాదు, ఎ. బలరామిరెడ్డి నిజామాబాదు, బి. వి. గురుమూర్తి ఆదిలాబాదు, కరీంనగర్.

భారత్ ఔన్నత్యానికి పాకిస్తానే మూలాధారం: అయూబ్‌ఖాన్ ప్రలాపం

కరాచీ, అక్టోబరు 18

తన ఔన్నత్యానికి పాకిస్తానే మూలాధార మన్నవిషయాన్ని భారత దేశము గుర్తించాలంటూ పాకిస్తాన్ అధ్యక్షుడు అయూబ్‌ఖాన్ వాదాల త్యాన్ని ప్రదర్శించాడు.

1970 నాటికల్లా బలోపేతమైన సైనిక శక్తిగా రూపొందనున్న ఇండియాకు వ్యతిరేకముగా స్వీయరక్షణకై పాకిస్తానీలు సిద్ధము కావాలని "విజ్ఞాన వేత్తల" సమావేశంలో మాట్లాడుతూ అయూబ్‌ఖాన్ అన్నారు.

ఇండియా-పాకిస్తాన్‌ల మధ్య స్నేహ సంబంధాలు మెరుగు పర్చుకోవడము భారత ప్రయోజనాల దృష్ట్యా నే కాదనీ, ఆసియాలో శాంతి స్థాపనకు కూడా దోహద పడుతుందని ప్రెసిడెంట్ అయూబ్ అన్నారు.

పెరిగిపోతున్న తన సైనిక శక్తిని పొరుగున గల చిన్న దేశాలను ముఖ్యముగా పాకిస్తాన్‌ను బెదరించడానికి ఇండియా వాడుకోవచ్చని అయన అన్నారు.

పట్టణ ప్రాంతాల్లోని విలేఖరుల రిట్రెంచుమెంటు చర్యపట్ల పాత్రికేయ సంఘం ఆక్షేపణ

హైదరాబాదు, అక్టో 18

"వార్తా సరఫరాలు పునర్వ్యవస్థీకరణ" అను నెపంతో తమ పత్రికలకు తెలియకుండా పెక్కుమంది పట్టణ ప్రాంతపు విలేఖరులను ఉద్యోగంలో నుంచి తొలగిస్తున్న రాష్ట్రంలోని కొన్ని వార్తాపత్రికల నిర్వాహక వర్గపు చర్యను ఆంధ్రప్రదేశ్ పత్రికా రచయితల సంఘం కార్యవర్గం ఒక తీర్మానములో ఆక్షేపించినది.

భారీస్థాయిలో సాగుతున్న ఈరీ చెంచుమెంటును వెంటనే నిలుపుదల చేయడానికిగాను చర్య గైకొనవలసినదిగా పర్యింగు జర్నలిస్టుల రెండవ వేజ్ బోర్డు, కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలకు ఈకార్యవర్గం విజ్ఞప్తిచేసింది.

వార్తాపత్రికల ఉద్యోగులతో సమైక్యంగా ఉంటామని కార్యవర్గములో మరో తీర్మానములో పేర్కొన్నది. పాట్నాలో జరిగిన అఖిల భారత వార్తాపత్రిక ఉద్యోగుల సమాఖ్య గైకొన్న నిర్ణయాలను బలపర్చినది కూడా.

చిన్నరకం మరియు మధ్యరకము వార్తాపత్రికల పట్ల ప్రభుత్వపు అనుసరిస్తున్న న్యూస్‌ప్రింట్ దిగుమతి విధానం హానికరమైన ప్రభావాన్ని పడవేస్తున్న విషయాన్ని ఈ కార్యవర్గము కేంద్రప్రభుత్వ దృష్టికి తీసుకవచ్చినది.

ఇటీవల వరదల్లో తీవ్ర నష్టానికి గురియైన కుటుంబాలపట్ల ఈ కార్యవర్గము తీవ్ర సానుభూతిని తెలియజేసినది. వరదల సహాయ నిధికి 58 రూపాయలు విరాళాలివ్వడానికి ఈ కార్యవర్గం నిర్ణయించినది. ఈకార్యవర్గ సమావేశానికి శ్రీ చంద్రశేఖరం అధ్యక్షత వహించారు.

ఆర్యనవయువక మండలి కార్యవర్గ ఎన్నికలు

హైదరాబాద్, అక్టో 18

ఆర్యనవయువక మండలి ఇటీవల రెండవ సర్వసభ్య సమావేశములో 1964-65 సంవత్సరమునకు ఈక్రింది వారు కార్యవర్గసభ్యులుగా ఎన్నుకోబడినారు

అధ్యక్షులు వి. సత్యనారాయణ, ఉపాధ్యక్షులు యం. వెంకటస్వామి ప్రధానకార్యదర్శి మన్నె సత్యనారాయణ, కార్యదర్శి బి వీరయ్య, కోశాధ్యక్షులు ఆర్ బద్రియ్య, విద్యాశాఖ కార్యదర్శి ఎ. లక్ష్మణ్ రావు, క్రీడారంగం కార్యదర్శి టి. బాలకృష్ణ, సాంస్కృతిక కార్యదర్శి టి వీరస్వామి మరియు కార్యవర్గసభ్యులుగా శ్రీ వి. పాండు, శ్రీ సి. భూషణం, శ్రీ వి. యాదగిరిరావు, శ్రీ యం భీమయ్య, శ్రీ వి. విశ్వేశ్వర్ రావులు ఎన్నికయినారు.

ఈ మండలికి ఏ రాజకీయపార్టీలతో సంబంధము లేదు. అక్టోబరు 2 గాంధీ జయంతి నుండి వాచనాలయమును కూడా ఈ మండలికి అనుబంధముగా ప్రారంభించినారు.

NOTICE

In the court of the 1st Additional Chief Judge, City Civil Court, Hyderabad. (A. P.)
O. P. No. 228 of 1964.

Between:-

1. Satyanarayan S/o Pentiah
2. Ramlu S/o Pentiah } ... ... **Petitioners**

AND

1. The Superintendent, Govt. Nizamia General Hospital, Charminar, Hyderabad. A.P.
2. The Officer-in-Charge, Pension Payment Office Motigally, Hyderabad. A.P. } ... ... **Respondents**

Sub:- In the matter of application Dated 24-7-64 of the petitioners above named for a Succession certificate under Act XXXIX of 1925.

To All Concerned !

Whereas the above named petitioners (1) Satyanarayan and (2) Ramlu have applied to the above Court under section 372 of the Indian succession Act XXXIX of 1925 for succession certificate in the name of the petitioner No. 1 Satyanarayan in respect of the service gratuity Amount Rs. 1, 380. 00 ps. and pension Rs. 309-55 ps. standing in the name of Mallamma deceased and whereas the 24th October 1964 at 11 a. m. has been fixed for hearing of the application, notice is hereby given to all concerned under Section 7 (1) (b) of the said Act. you are at liberty to oppose the said application on the said date of hearing, otherwise the application will be heard and disposed according to law.

HYDERABAD, A. P.
10 th October 1964.

By order of the Court
(H. D. KULKARNI)
Advocate for Petitioners

శ్రీ లక్ష్మీ నృసింహస్వామి దేవస్థాన కార్యాలయము
యాదగిరిగుట్ట

ప్రకటన

ఇరుమూలముగా సమస్త జనులకు తెలియచేయునదేమనగా శ్రీశ్రీశ్రీ లక్ష్మీనృసింహస్వామి దేవస్థాన గోశాల ఆవులు, కోడెలేగలు మరియు పెయ్యలేగలు అందు బంగోలు, దేవుని మరియు తెలంగాణా జాతు గలవి ది. 28-10-64 బుధవారం మధ్యాహ్నం గం॥ 2-30లకు గోశాల ఆవరణలో దేవస్థాన కార్యదర్శిగారు బహిరంగముగా వేలము వేయుదురు

కావున యిష్టమున్నవారు పై తేదీన వేలములో పాల్గొని సవాలు చేయవచ్చును. సవాలు సేకరా అయిన వెంటనే అట్టి అభ్యర్థి సవాలు మొత్తము డబ్బు చెల్లించి పశువులను తీసికొనిపోవలసియుండును.

(సం) వై. బసవయ్య
ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్

ది. 21-9-1964

సెంట్రల్ రైల్వే
టెండరు నోటీసు

దిగువ నుదాహరించిన పనులకు ది. 29-10-64 గురువారం 13-00 వరకు నిర్ణీతఫారములతో పర్సంటేజ్ పద్ధతులపైన సీల్డు టెండర్లు కోరబడు చున్నవి.

పని అంచనా విలువ	సెక్యూరిటీ	కోరబడిన పైకం
	రు.	రు.
1. బెల్లంపల్లి మండిమరి సైడింగ్‌కు విస్తరీకరణ, పరిపాదనకు చెందిన ఆదనపు సౌకర్యముల ఏర్పాటు 91,000/-	455/-	1820/-

పని ప్రారంభించుటకు ఉత్తర్వులు అందిన తేదీనుండి 12 మాసముల లోపు పనిపూర్తి చేయవలెను.

